## చట్టాలపై అవగాహన ఉండాలి




బాన్సువాడలో మున్సిఫ్ కోర్టు ఆవరణలో వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సివిల్ జడ్జి కుమారి భార్గవి

బాన్సువాడ, డిసెంబర్ 7 : బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి టీఎస్‌పీ భార్గవి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి భార్గవి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకోవడం ద్వారా డబ్బుతోపాటు సమయం వృథా అవుతుందని తెలిపారు. ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి, పట్టణ సీఐ అశోక్, న్యాయవాదులు భూషణ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఖలీల్, మొగులయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**కోర్టు ఆవరణలో వైద్య శిబిరం**

బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మండల మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ దవాఖాన సౌజన్యంతో వైద్య శిబిరాన్ని మున్సిఫ్ కోర్డు జడ్జి టీఎస్‌పీ భార్గవి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శన

బాన్సువాడ, డిసెంబర్ 7 : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ ముగింపు కార్యక్రమంలో పోచారం, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడారు. బాన్సువాడలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఈవో రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ నార్ల సురేశ్ గుప్తా, ఎజాస్, గోపాల్‌రెడ్డి, ఆయా ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎంఈవోలు నాగేశ్వర్‌రావ్, దేవీసింగ్, కౌన్సిలర్లు నర్సుగౌండ, నార్ల ఉదయ్ గుప్తా, ఉపాధ్యాయులు నాగార్జున, మంద ప్రవీణ్, వెంకటరమణ, నర్వ శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



నస్రుల్లాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు



గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నస్రుల్లాబాద్, డిసెంబర్ 7 : నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు గురుకులబాట పట్టారు. బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ నాయకులు గిరిజన గురుకుల బాలురు పాఠశాల, కళాశాల సందర్శన కోసం శనివారం రావడంతో పోలీసులు వారిని అడ్డుకొని, అనుమతి లేదని తెలపడంతో పాఠశాల ఎదుట ధర్నా చేశారు. వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సొంత పూచీ కత్తు పై విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు గురుకుల బాట కార్యక్రమం చేపట్టామన్నారు. రేవంత్ సర్కార్ గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 48 మంది విద్యార్థులు మృతి చెందారని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మృతి చెందిన విద్యార్థుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, మౌలిక సదుపాయాలను అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోచి గణేశ్, అఫ్రోజ్, నర్సింహులుగౌడ్, టేకుర్ల సాయిలు, గంపల రమేశ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల, కళాశాలలో భోజనం పరిశీలించడానికి వెళ్లిన బీజేపీ నాయకులను అరెస్టు చేశారు. కార్యక్రమంలో బీజేపి నాయకులు సాయి కిరణ్, శ్రీనివాస్, హన్మాండ్లు, సాయిబాబా, బస్వరాజ్, జగదీశ్ తదితరులు ఉన్నారు.

## పనులను నాణ్యతతో చేపట్టాలి

బాన్సువాడ రూరల్, డిసెంబర్ 7 : బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ – కోనాపూర్ శివారులో రూ.12 కోట్లతో చేపట్టిన గిరిజన బాలికల గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం పరిశీలించారు. పనుల వివరాలను కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ హన్మాండ్లు, రాజేశ్వర్ గౌడ్, గంగాధర్, తదితరులు ఉన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

బాన్సువాడ, డిసెంబర్ 7 : బాన్సువాడ నియోజకవర్గంలోని 108 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి పోచారం స్వగృహంలో శనివారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, ఉదమ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం కంప్లెంట్ సెల్



ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫోన్‌నంబర్లు

కామారెడ్డి, డిసెంబర్ 7 : ఫిర్యాదుదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎస్పీ సింధూశర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్లలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని తెలిపారు. వీరు స్పందించకపోతే ప్రజల సౌకర్యార్థం ఎస్పీ ఆఫీస్ సెంట్రల్ కంప్లెంట్ సెల్ 87126 86142ను సంప్రదించాలని సూచించారు. ఫోన్ కాల్, వాట్సప్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## ఉత్సాహంగా 2.5కే రన్

భిక్కనూరు, డిసెంబర్ 7 : వేకప్ వింటర్ నినాదంతో భిక్కనూరు సీఐ సంపత్ ఆధ్వర్యంలో దోమకొండ మండలంలోని లింగుపల్లి నుంచి భిక్కనూరు సౌత్ క్యాంపస్ వరకు శనివారం ఉదయం 2.5కే రన్ నిర్వహించారు. ఈ రన్‌లో సర్కిల్ పరిధిలోని నాలుగు పోలీసు స్టేషన్ల సిబ్బంది, సౌత్ క్యాంపస్ విద్యార్థులు పాల్గొన్నారు. డీఎస్పీ నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భిక్కనూరు ఎస్సై సాయికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## 'లిటిల్ స్కాలర్'కు స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

కామారెడ్డి, డిసెంబర్ 7 : జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్ పాఠశాల తెలంగాణలోని టాప్ 20 స్టేట్ బోర్డు స్కూల్స్‌లో ఒకటిగా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ఈటీ టెక్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సమ్మిట్–2024లో 2024–25 స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ను డీన్ ప్రేమ్ సింగ్ చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ పున్న రాజేశ్ అందుకున్నాడు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

బీబీపేట్, డిసెంబర్ 7 : మండల కేంద్రంతోపాటు మాందాపూర్, యాడారం, తుజాల్‌పూర్ తదితర గ్రామాల్లో సీఎం కప్ క్రీడలను అధికారులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 364 మంది క్రీడాకారులను గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా

కామారెడ్డి, డిసెంబర్ 7 : సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఉద్యోగులను రెగ్యులర్ చేసి పేస్కేల్ అమలు చేయాలని కోరారు. ప్రతి ఉద్యోగికి రూ.20 లక్షల జీవిత బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఈ నెల 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లి బోధన, బోధనేతర పనులు నిలిపివేసి విద్యా వ్యవస్థను స్తంభింపజేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు రాములు, సాయిలు, శైలజ, సంధ్య, సంతోష్ రెడ్డి, గంగాప్రసాద్, మాధవి, కాళీదాసు, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ఇచ్చారు.



ధర్నా నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

## రైలు కిందపడి వ్యక్తి మృతి

రాజంపేట్, డిసెంబర్ 7 : రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన కామారెడ్డి రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకున్నది. తలమడ్ల రైల్వేస్టేషన్ ఉద్యోగులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రైల్వేపోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు రాజంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన నులుగొండ శ్రీనివాస్ (45)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై తావు నాయక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

భిక్కనూరు, డిసెంబర్ 7 : మండలంలోని జంగంపల్లిలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలకు చెందిన అక్షిత(అండర్–14 విభాగం) జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొనేందుకు శనివారం బయల్దేరినట్లు తెలిపారు. క్రీడాకారిణిని ప్రిన్సిపాల్‌తోపాటు ఏటీపీ ప్రమిద, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 7: సుబ్రహ్మణ్యషష్ఠి సందర్భంగా ఎల్లారెడ్డి అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయపూజారి ముత్యాల శ్రీనివాస్‌రావు, సుబ్రహ్మణ్య ఆలయ దాత కోటోజు సుగుణాకర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్వామివారికి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి నమకం, ఛమకం, రుద్ర సహితంగా వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్ జంగం నీలకంఠం అప్ప, నాయకులు విద్యాసాగర్, సాయిబాబా, గురుస్వాములు, అయ్యప్పస్వామి దీక్షాధారులు, భక్తులు పాల్గొన్నారు.

## అదనపు గదుల నిర్మాణ పనుల పరిశీలన

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 7: గురుకుల పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశించారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో కిచెన్‌ను పరిశీలించిన ఆయన వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినులకు పెట్టిన అన్నం నాణ్యతగా లేకపోవడంతో నాణ్యమైన బియ్యంతో వండి విద్యార్థులకు అందించాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు. ఆయనతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



ఎల్లారెడ్డి కస్తూర్బా బాలికల పాఠశాలలో అదనపు గదుల పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## ఓటరు జాబితా ప్రదర్శన

లింగంపేట, డిసెంబర్ 7: లింగంపేట మండల పరిషత్తు కార్యాలయంలో ఓటరు జాబితా ప్రదర్శించినట్లు ఎంపీడీవో నరేశ్ శనివారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా ప్రదర్శించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మల్హరీ, గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**


★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605

**WANTED**

★ స్కూల్ పిల్లల బట్టలు వాషింగ్ మెషిన్‌పై ఉతికి ఇస్త్రీ చేయుటకు రజకులు కావలెను. ఉచిత వసతి, భోజన సౌకర్యం కలదు. సంప్రదించు సెల్:9440758535, 9010286434
NTZ-334432

**WANTED**

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All




**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# 'సాగర్'ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం



నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శిస్తున్న ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నిజాంసాగర్/లింగంపేట/మద్నూర్/నాగిరెడ్డిపేట, డిసెంబర్ 7 : జిల్లాలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం పర్యటించారు. పర్యాటక ప్రమోషన్‌లో భాగంగా మంత్రి నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్తీ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్నపిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు. లింగంపేటలోని పురాతన నాగన్న బావిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి వెల్లడించారు. ఆయన, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, కలెక్టర్‌తో కలిసి నాగన్న బావిని సందర్శించారు. వారికి నాగన్న బావి విశిష్టతను ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు వివరించారు. నాగన్న బావి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి ముందు గిరిజన సాంప్రదాయ దుస్తుల స్టాల్‌ను సందర్శించారు. మంత్రి వెంట పార్టీ అధ్యక్షుడు మండల బుర్ర నారాగౌడ్, డీఆర్డీవో సురేందర్, డీపీఎం సుధాకర్, ఎంపీడీవో నరేశ్, తహసీల్దార్ నరేందర్, వ్యవసాయ శాఖ అధికారి అనిల్ తదితరులు ఉన్నారు. మద్నూర్ మండలకేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతంలో నూతనంగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. రైతులకు ఎళ్లవేలలా అందుబాటులో ఉండాలని పాలకవర్గానికి సూచించారు. పోచారం ప్రాజెక్టును పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని మంత్రి కృష్ణారావు అన్నారు. పోచారం ప్రాజెక్టును ఎంపీ, ఎమ్మెల్యేతో కలిసి సందర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్‌తో కలిసి బోటులో ప్రయాణించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. ప్రాజెక్టు వద్ద ఉన్న అతిథిగృహం పూర్తిగా శిథిలమైనందున వాటి స్థానంలో నూతన గెస్ట్‌హౌస్ నిర్మాణానికి రూ.2.5 కోట్లు, పర్యాటకుల బోటు షికారు కోసం నాలుగు బోట్ల కొనుగోలుకు రూ.60 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఐలాండ్ వద్ద రెస్టారెంట్, కాటేజీలు నిర్మించేందుకు ప్రైవేటు సంస్థలను ఎంపిక చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో నీటిపారుదలశాఖ ఎస్సీ విద్యావతి, సీఈ శ్రీనివాస్, ఈఈ మల్లేశ్, డీఈ వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రతి బాలికా.. టీ సేఫ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి



ఎల్లారెడ్డి ట్రైబల్ హైస్కూల్, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న షీ టీం సభ్యుడు

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 7: ప్రతి బాలిక, మహిళ తన సెల్‌ఫోన్‌లో టీ సేఫ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని షీ టీం సభ్యుడు శ్రీనివాస్ సూచించారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ట్రైబల్ హైస్కూల్, కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై టోల్‌ఫ్రీ నంబర్ 1930 గాని షీ టీం నంబర్ 8712686094కు ఫోన్ చేయవచ్చన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సిన 100,108, 1930, 181 నంబర్లు, వాటి పనితీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రీనివాస్, సుప్రజ, ఎల్లారెడ్డి పీఎస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 7: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో..ఉత్తమ ఫలితాలను సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జిల్లా ఇంటర్ కళాశాలల కన్వీనర్ షేక్ సలాం అన్నారు. నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల హాజరును తనిఖీ చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, కస్తూర్బాగాంధీ, గురుకులాలతో కలిపి 86 కళాశాలలు ఉన్నాయన్నారు. గత యేడాది 38 శాతం ఉత్తీర్ణత వచ్చిందన్నారు. ఈయేడు వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అందుకోసం కళాశాలల్లో 96 రోజుల ప్రణాళిక తయారు చేసినట్లు చెప్పారు. జిల్లాలో నూతనంగా మంజూరైన బీర్కూర్, బీబీపేట, నాగిరెడ్డిపేట, నిజాంసాగర్ మండలాల్లో కళాశాల భవన నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



కూరగాయలను పరిశీలిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న

లింగంపేట, డిసెంబర్ 7: గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆమె శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధం చేసిన వంటకాలు పరిశీలించారు. అనంతరం బియ్యం, పప్పులు, కూరగాయలు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యం అందిస్తున్న ఆహారం వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమెవెంట జీసీఈవో సుకన్య, పాఠశాల ఎస్‌వో వాసంతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## గాంధారి మండలంలో భారీ వర్షం

గాంధారి, డిసెంబర్ 7: అల్పపీడన ద్రోణి ప్రభావంతో శనివారం గాంధారితోపాటు, వెంకటాపూర్ తండా, మొండిసడాక్, ముదెల్లి, సీతాయిపల్లి, గౌరారం, గండివేట్ తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన వర్షం ఏకధాటిగా దాదాపు అరగంట పాటు కురిసింది. దీంతో పంట చేల ల్లోని మొక్కజొన్న జూళ్లు తడడిసిపోగా, మరోవైపు యాసంగిలో పంటలు సాగు చేస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి



మాచారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వెలమ సంఘ సభ్యులు

మాచారెడ్డి, డిసెంబర్ 7 : వెలమ సామాజికవర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరూతూ ఉమ్మడి మాచారెడ్డి మండలానికి చెందిన వెలమ సంఘ సభ్యులు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెలమ కుల సభ్యులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పదవిలో ఉండి ఒక సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుపతిరావు, శ్రీధర్‌రావు, హన్మంత్‌రావు, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 7: ఎల్లారెడ్డి శివారులోని రామలింగం బాయి పరిసరాల్లో గ్రానైట్ తీసుకొని వెళ్తున్న లారీ శనివారం బోల్తా పడింది.సిమెంట్ దిమ్మెను ఢీకొట్టి లారీ బోల్తా పడిన ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కావడంతో పెనుప్రమాదం తప్పింది. రోడ్డుపనులు జరుగుతున్న క్రమంలో లారీ అదుపుతప్పి ప్రమాదం సంభవించినట్లు సమాచారం.

## స్టేట్ లెవల్ ఇన్‌స్పెయిర్‌కు విద్యార్థి

నిజాంసాగర్, డిసెంబర్ 7 : జిల్లా స్థాయి ఇన్‌స్పెయిర్ కార్యక్రమంలో మండలంలోని అచ్చంపేట ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి మాటూరి ఆకాశ్ రాష్ట్ర స్థాయి ఇన్‌స్పెయిర్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య శనివారం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, గైడ్ టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్‌లో లింగంపేట విద్యార్థుల ప్రతిభ

లింగంపేట, డిసెంబర్ 7: బాన్సువాడ పట్టణంలో నిర్వహించిన సైన్స్‌ఫేర్‌లో లింగంపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల హెచ్‌ఎం వహిద్ సిద్దికీ శనివారం తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సాత్విక్, ప్రదీప్‌గౌడ్ ట్రాన్స్‌పోర్టు, కమ్యూనికేషన్ విభాగంలో ప్రదర్శన నిర్వహించి, జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈవో షౌకత్ అలీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## 'సదరం సర్టిఫికెట్ ఉన్నా పెన్షన్ రావడంలేదు'

రామారెడ్డి, డిసెంబర్ 7: జిల్లాలో సదరం సర్టిఫికెట్ రావడం లేదని, సదరం సర్టిఫికెట్ వచ్చిన వారికి పెన్షన్ రావడం లేదని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కోల బాలరాజ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సదరం కేంద్రా ల్లో అధికారులు దివ్యాంగులపై చిన్న చూపు చూస్తున్నారన్నా రు. ఈ సమస్యలపై త్వరలో జిల్లా అధికారులను కలిసి మాట్లాడుతామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.